# వరంగల్ వాయిస్
Evening Daily


సంపుటి : 04 | సంచిక : 130
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
ఫిబ్రవరి 12, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ఫార్మసిస్టుల ఆత్మబంధువు.. బత్తిని సుదర్శన్ గౌడ్

7లో..

- ఆయన సేవలు ఆదర్శనీయం
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఉన్నత లక్ష్యంతో ముందుకు



# రిజర్వేషన్లపై .. తీవ్ర ఉత్కంఠ

వివరాలు2లో..

- గ్రామాల్లో మొదలైన ఎన్నికల హడావుడి
- ఆశావాహుల్లో అలజడి
- ఎన్నికలకు రూట్ క్లియర్..?
- త్వరలో నోటిఫికేషన్..?

తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన ఆశవాహులు ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం మంతనాలు జరుపుతున్నారు. తమకు ఈసారి అవకాశం ఇవ్వాలని గ్రామాల్లోని కొందరు ఆయా పార్టీల ముఖ్యులను కోరుతున్నారు. ఇప్పటికే పల్లెలలో ఎన్నికల వాతావరణం మొదలైంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుండటంతో రిజర్వేషన్లు ఎలా ఉంటాయోనని ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది.

- వరంగల్ వాయిస్, దామెర

8లో..

## పాత స్టాక్.. కొత్త ధరలు

- మద్యం వ్యాపారుల దందా!
- అధికారుల తీరుపై మండిపాటు
- ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకం





## కదిలిన రెవెన్యూ యంత్రాంగం

కమలాపూర్ రెవెన్యూ ఆఫీసర్లకు కలెక్టర్ ఆదేశం


పద్మశాలి బీసీ కాలనీలో సర్వే



# ఓవైపు నీటి వృధా.. మరోవైపు ఎద్దడి

- మొద్దు నిద్రలో పంచాయతీ అధికారులు
- తాళ్లపూసపల్లిలో విచిత్ర పరిస్థితి
- అధికారుల నిర్లక్ష్యంతో నీటి వృధా
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

8లో..



## కేసీఆర్ హయాంలో క్రీడలకు పెద్దపీట

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాశ్
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్



2లో..

# రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠ..

- గ్రామాల్లో మొదలైన ఎన్నికల హడావుడి
- ఆశావాహుల్లో అలజడి
- ఎన్నికలకు రూట్ క్లియర్..?
- త్వరలో నోటిఫికేషన్..?




తెలంగాణలో ఈ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన ఆశవాహులు ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం మంతనాలు జరుపుతున్నారు. తమకు ఈసారి అవకాశం ఇవ్వాలని గ్రామాల్లోని కొందరు ఆయా పార్టీల ముఖ్యులను కోరుతున్నారు. ఇప్పటికే పల్లెలలో ఎన్నికల వాతావరణం మొదలైంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుండటంతో రిజర్వేషన్లు ఎలా ఉంటాయోనని ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది.

**వరంగల్ వాయిస్, దామెర :** బీసీ కులగణన పూర్తైన నేపథ్యంలో స్థానిక సమరానికి సైరన్ మోగే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ తేదీలు విడుదల చేయడానికి సంసిద్ధంగా ఉండడంతో గ్రామాలలో ఎన్నికల హడావుడి మొదలై ఆశావాహుల్లో అలజడి మొదలైంది. టికెట్ ఎవరికి వరిస్తుందోనని, ఎవరు గెలిచి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కాబడతారోనని రచ్చ బండల దగ్గర రచ్చ మొదలైంది. పాత జ ర్వేషన్లు ఉంటాయా కొత్తగా రిజర్వేషన్లు వస్తాయా మార్పుల చేర్పులతో మాకు వస్తదంటే అంటే మాకే వస్తదని ఆశావాహులు ఎవరికి వారే గ్రామాలలో ధావతులు నిర్వహిస్తున్నారు. ఓటర్లని ఎలా మభ్య పెట్టాలో, ఏం చేసింది తమ వైపుకు తిప్పుకోవాలనే విషయాలపై ఇప్పటి నుండి ఫోరస్ పెట్టారు.

### రిజర్వేషన్లపై ఎదురుచూపు..

సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఏ విధంగా ఉంటాయో? రిజర్వేషన్లు ఎవరిని వరిస్తాయో? ఎవరి రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతోందో పరీక్షించుకోబోతున్నారు. ప్రతి గ్రామంలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు రిజర్వేషన్లపై తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎక్కడ నలుగురు కలిసిన రిజర్వేషన్ల పైన చర్చ జరుగుతుంది. త్వరలో సర్పంచి, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది.

### ఎన్నికలకు లైన్ క్లియర్..?

రిజర్వేషన్లు ఏ విధంగా ఉంటాయో, వివిధ రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎవరికి అండగా ఉంటాయో, ఎవరికీ పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారోనని ఆశావాహులలో టెన్షన్ మొదలైంది. ఇదిలా ఉంటే పాత రిజర్వేషన్లు ఉండాలని కొందరు అనుకుంటున్నారు. జిల్లా కేంద్రానికి ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి చేరుకోవడం జరిగిందని, బ్యాలెట్ నమూనాలు కూడా ముద్రించడం జరిగిందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల పలు సమావేశాలలో మంత్రులు కూడా త్వరలో స్థానిక ఎన్నికలు ఉంటాయని, ఎన్నికలకు క్యాడర్ సంసిద్ధం కావాలని చెప్పడంతో ఇక లైన్ క్లియర్ అయినట్టేనని భావిస్తున్నారు.

### రిజర్వేషన్లు బీసీలకు కలిసి వచ్చేనా..

బీసీ కులగణన తర్వాత బీసీలకు ఏ విధంగా కలిసి వస్తుందోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ లో ఏఏ కులాలకు ఎన్ని సీట్లు రిజర్వ్ చేయాలనే అంశాలు ఇంకా తేలక ముందే.. ఆశావాహులు ఎన్నికల్లో పోటి పడేందుకు పైరవీలు సైతం మొదలు పెట్టారు. బీసీ కులగణనతో ఎక్కువ సీట్లు సాధించవచ్చని ధీమాతో ముందుకు సాగుతున్నారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు మంచి అవకాశమని, రాజకీయంగా మరింత బలపడవచ్చనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఏకగ్రీవాలకు ఈసీ చెక్..!

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై రాష్ట్రంలో ఏకగ్రీవాలు లేకుండా చర్యలు తీసుకోనుందట. ఒక్క నామినేషన్ నమోదైనా 'నోటా'ను రెండో పోటీదారుగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విధానం హర్యానా, మహారాష్ట్రలో అమల్లో ఉంది. దీనిపై రాజకీయ పార్టీలతో చర్చించి తుది నిర్ణయం తీసుకోనుందని సమాచారం.



# 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ–2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.



# కదిలిన రెవెన్యూ యంత్రాంగం

- కమలాపూర్ రెవెన్యూ ఆఫీసర్లకు కలెక్టర్ ఆదేశం
- పద్మశాలి బీసీ కాలనీలో సర్వే
- బాధితుల నుంచి వివరాలు సేకరణ

**వరంగల్ వాయిస్, దామెర :** కమలాపూర్ బీసీ కాలనీ పద్మశాలి కులస్తుల గోడు విన్న కలెక్టర్ ప్రావీణ్య కమలాపూర్ రెవెన్యూ ఆఫీసర్లకు సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీసీ కాలనీ పద్మశాలి కులస్తులకు చెందిన ఇండ్ల జాగాల్లో కబ్జాలపై సీరియస్ గా ఉన్న ఆమె పూర్తి స్థాయి సర్వే చేసి నివేదిక పంపాలని ఆదేశించారు. దీంతో ఇవాళ స్థానిక ఆర్ఐ సమ్మయ్యతో పాటు సిబ్బంది బీసీ కాలనీలో కలియతిరిగి బాధిత కుటుంబాల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కబ్జాకు ఎన్ని ప్లాట్లు గురయ్యాయి, కబ్జా చేస్తున్న వారు ఎవరని బాధిత కుటుంబాల నుంచి వివరాలు తెలుసుకొని పేర్లు నమోదు చేసుకున్న రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్ కు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మార్గం భిక్షపతి, కుల సంఘం నాయకులు పత్తిపాక మురళి, గౌరీదేవి పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో క్రీడలకు పెద్దపీట

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాశ్
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** కేసీఆర్ హయాంలో క్రీడలకు పెద్దపీట వేశారని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాశ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ అన్నారు. సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో కేసీఆర్ క్రికెట్ కప్–2025 టోర్నీని బుధవారం ఘనంగా ప్రారంభించారు. కాగా, 10వ డివిజన్–61వ డివిజన్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా.బండ ప్రకాశ్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణలో క్రీడలకు పెద్దపీట వేశారని అన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, నగదు బహుమతులు, ఇంటి స్థలాలు అందించిన ఘనత కేసీఆర్‌దే అని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను బలోపేతం చేసేందుకు గత బీఆర్ఎస్ హయాంలో క్రీడా మైదానాలను సైతం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణిస్తున్నారని, వారందరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. క్రీడలతో విద్యార్థుల్లో శక్తి సామర్థ్యాలు పెంపొందుతామని అన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కేసీఆర్ క్రికెట్ కప్ పోటీలను కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నారని, అభినందనీయమని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రీడాకారులను ఈ పోటీల ద్వారా ప్రోత్సాహం అందించినట్లవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్, కార్పొరేటర్లు చెన్నం మధు, బోయినపల్లి రంజిత్ రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు, నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి


**◆ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలి**



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను నిలుపుదల చేయాలని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేయూ ఇంచార్జి ఆరెగంటి నాగరాజు, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్ లు డిమాండ్ చేశారు. బుధవారం కేయూ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డెడికేటెడ్ కమిషన్ ద్వారా బీసీ కులగణన చేసిన వివరాలను సవరించి వాస్తవ లెక్కలను బహిర్గతం చేయాలని, బీసీ జనాభా తగ్గించడం ద్వారా రిజర్వేషన్లు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన ప్రాధాన్యత పదవుల కేటాయింపులో కేయూ వైస్ ఛాన్సలర్ అన్యాయం చేశారని మండిపడ్డారు. తక్షణమే బీసీలకు సముచిత స్థానం కల్పించాలని లేని పక్షంలో బీసీ విద్యార్థి సంఘాలతో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్నాటి నరేష్, సాయి, అజయ్ సింగ్, అరుణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని, అంటు వ్యాధుల నుంచి రక్షించి చల్లంగా చూడమ్మా అంటూ వేలాది మంది భక్తులు గ్రామ దేవతను వేడుకొని తల్లిని దర్శించుకున్నారు. పట్టణంలోని గ్రామ దేవత బోడ్రాయి ద్వితీయ వార్షికోత్సవాల్లో భాగంగా శివసత్తుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుల మధ్య భక్తులు బోనాలతో ఊరేగింపుగా గ్రామ దేవత వద్దకు చేరుకుని తల్లికి జలాభిషేకాలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవతకు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ దంపతులు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి ప్రాంత మంతా భక్తులతో కిక్కిరిసిపోయి అందరిలో భక్తి భావం, ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# మిస్టరీ వీడిన మర్డర్ కేసు

## ఛేదించిన పోలీసులు



**వరంగల్ వాయిస్, పరకాల :** ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరకాల పోలీస్ స్టేషన్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి 2023లో జరిగిన హత్యకు సంబంధించిన వివరాలను తెలిపారు. 2023 జూన్ 26లో శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన వాడికారి బొందమ్మ ఆస్తి పంపకాలలో తన బిడ్డలకు ఇవ్వకుండా నిందితుడు ఇంటి రాజిరెడ్డి అడ్డుపడుతున్నాడనే కోపంతో నిందితున్ని ఇష్టమున్నట్లు తిట్టడంతో రాజిరెడ్డి ఎవరు లేని సమయంలో హత్య చేయాలని ప్రణాళిక తయారు చేసుకొని, ఆ మృతురాలిని ఇంటికి పిలుచుకొని కొట్టడంతో కింద పడి చనిపోయింది. దీంతో బొందమ్మ మృతదేహాన్ని ఎక్కడైనా పడేయాలనే ఉద్దేశంతో వెళుతుండగా రోడ్డుపై జనాలు సంచరించడంతో డైరెక్ట్ గా వేములవాడకు పోయి వేములవాడ నుంచి పరకాలకు రావడంతో చీకటి పడగా ధర్మారం శివారులోని కెనాల్ కాలువ వద్ద మృతదేహాన్ని పడేసి ఆమెపై బండరాయి వేసి ఆమె బంగారం తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. దీనికోసం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రత్యేక చొరవతో శాయంపేట సీఐ రంజిత్ కుమార్, పరకాల సీఐ క్రాంతికుమార్ లు టీంగా ఏర్పడి నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి పట్టుకునేందుకు కృషి చేసిన సీఐలను, కానిస్టేబులను ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ సతీష్ బాబులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** టీచర్స్ క్లబ్ సిగ్నేచర్ ప్రాజెక్ట్ అయిన ఆల్ ఇన్ వన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ రాజులకొత్తపల్లిలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, రాజులకొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజులకొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.స్వరూపారాణి మాట్లాడుతూ సేవే పరమావధిగా ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు అవసరమైనటువంటి స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రిని అందిస్తున్నటువంటి టీచర్స్ క్లబ్ సేవలను, మెటీరియల్ అందించిన టీచర్స్ క్లబ్ ప్రెసిడెంట్ చింతల సురేష్ ను అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి పరీక్షలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఇప్పటికే టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో స్టడీ మెటీరియల్ అందజేశామని, ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకై టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ చింత రామయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో మంచి మార్కులు సాధించాలన్నారు. టీచర్స్ క్లబ్ వారు బహుకరించిన స్టడీ మెటీరియల్ ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ రాజుల కొత్తపల్లి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శేషు కుమార్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ వారు తమ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. చింతల సురేష్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ వారి దాతృత్వాన్ని ప్రదర్శించి పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. ఈ సేవా కార్యక్రమాలలో టీచర్స్ క్లబ్ కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు కొండం నరసింహారెడ్డి, రాయపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు హంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వసంతమాల, రాకేష్, శ్రీనివాస్, ఖదీర్, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీపై కవిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో చేతులు కలిపి లిక్కర్ స్కామ్ లో జైలు జీవితం గడిపిన వారికి రాహుల్ గాంధీని విమర్శించే నైతికత లేదని గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లిక్కర్ స్కాం కవితమ్మ విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై పైచేయి సాధించేందుకే కల్వకుంట్ల కవిత పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని, ఉనికి కాపాడుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని వెంకట రమేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన చెందిన బీఆర్ఎస్ నాయకులు తొర్నే శంకర్ రావు, నెమరుగొమ్ముల లక్ష్మణ్ రావు కుటుంబాలను బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం వారిరువురి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ఏర్పాటు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ (ఎంపీటీసీ, జడ్పీటీసీ) రాబోవు ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాపై గురువారం ఉ.11.00 గంటలకు గణపురం మండల రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వివిధ పార్టీల నాయకులు హాజరు కావాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ కోరారు.

# ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ స్టోర్, ల్యాబ్, ఆయూష్ క్లినిక్ ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. అనంతరం పీహెచ్ సీ డాక్టర్ మహేంద్రను ఎంసీహెచ్, ఎన్ సీడీ ప్రోగ్రామ్స్ గురించి, ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీల నమోదు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో గర్భిణులకు సాధారణ ప్రసవం అయ్యేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇఫ్తార్ అహ్మద్ ఎన్సీడీ, అశోక్ రెడ్డి, మాధవరెడ్డి సీహెచ్ఓ, రవీందర్ సీనియర్ అసిస్టెంట్, సూపర్ వైజర్ శ్రీకాంత్, ఫార్మసిస్ట్ రాజేశ్వరి, హేమంత్ కుమార్ ఎన్ సీడీ, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసం విజయానికి తొలి మెట్టు

## ◆ మోటివేషనల్ వక్త లయన్ ఏ. కోటిరెడ్డి



**వరంగల్ వాయిస్, జనగామ :** విద్యార్థులలో ఆత్మవిశ్వాసం దృఢంగా ఉంటే విజయం వారి సొంతం అవుతుందని ప్రముఖ మోటివేటర్ ఉపన్యాసకులు లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ అన్నపరెడ్డి కోటిరెడ్డి అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో 9, 10 వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ అధ్యక్షుడు లయన్ వై.సంజీవరెడ్డి అధ్యక్షతన సాయిరాం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ పాఠశాలల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ వారికి ఉపయుక్తంగా ఉండే అనేక విషయాలు ఆసక్తికరంగా కోటిరెడ్డి బోధించారు. ఎవరైనా తమ కోరిక మేరకు లక్ష్య నిర్దేశం చేసుకొని తదనుగుణంగా శ్రమిస్తే ఫలితం సుసాధ్యమేనన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలు సాధించాలనే సంకల్పం సాధించాలంటే సెల్ ఫోన్ చాటింగ్, సినిమాలు చూడడం, క్రికెట్ ఆడడం, కేబుల్ టీవీకి హత్తుకోవడం లాంటి నాలుగు "సి" లు మానాలని తద్వారా వారిలో డిజైర్, డిసిప్లిన్, డైరెక్షన్, డిటర్మినేషన్, డెడికేషన్ లాంటి అయిదు "డి" తో కూడిన మంచి స్వభావాలు అబ్బీ ఎనర్జీ, ఎఫెక్ట్నెస్,



ఎఫిసియేన్సీ పెరిగి ఆనందంగా ఉండగలరన్నారు. ఈ కార్యక్రమం మూల సూత్రధారి పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుతం విద్యార్థులకు అవసర సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు అంగీకారం తెలిపిన క్లబ్ ల సారథులను అభినందించారు. స్థానిక లయన్స్ క్లబ్ లు జనగామ, ఆబాద్, మిలీనియం, సూర్య, శ్రీ సాయి, బి బాయ్స్, కింగ్స్ క్లబ్ లు నిర్వహించిన ఈ సదస్సులో ఏకశిల పబ్లిక్, ఫౌండేషన్, శ్రీ ఆరోబిందో, గౌతమి మోడల్, గీతాంజలి, సేజ్, నారాయణ, సెయింట్ మేరీ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన వక్త లయన్ కోటిరెడ్డి నీ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి పరిచయం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్ లు కలువల భాస్కర్ రెడ్డి, చందుపట్ల రవీందర్ రెడ్డి, జోన్ ఛైర్మన్లు శ్రీభాష్యం రఘు, పజ్జూరి జయహరి, జిల్లా అదనపు కార్యదర్శిలు క్రిష్ణ జీవన్ బజాజ్, శ్రీ రాం శ్రీనివాస్, మిలీనియం అధ్యక్షుడు నర్సయ్య, సూర్య క్లబ్ అధ్యక్షుడు నల్ల యాదగిరి, ఆబాద్ అధ్యక్షుడు డా. పి.నాగేశ్వర రావు,బి బాయ్స్ అధ్యక్షుడు డా. డి.శివశంకర్ రావు, కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి.రంజిత్ కుమార్, శ్రీ సాయి అధ్యక్షుడు జి.రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు చంద్రగిరి ప్రసాద్, అల్లాడి ప్రభాకర్ రావు, సి.ఉపేందర్ రెడ్డి, ఇ.ప్రభాకర్ రెడ్డి, టి.వెంకట నారాయణ, టి.కృష్ణా రెడ్డి, కె.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాకు నిర్మూలనకు కృషి

## అడిషనల్ డీసీపీ ఎం.రవి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ఎఫ్ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ వరంగల్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలన, వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రచారానికి రూపొందించిన గోడపత్రికలను, కరపత్రాలను అడిషనల్ డీసీపీ ఎం.రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ మానవ క్రమ రవాణా, వెట్టిచాకిరి అనేది ప్రజల ప్రాథమిక హక్కులను కోల్పోయే విధంగా ఉంటుందన్నారు. దానిని గుర్తించి వాటి నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ పి.డేవిడ్ రాజు, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్ స్పెక్టర్ వెంకన్న, ఐటీ కోర్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, మేనేజర్ అజయ్ కుమార్ తో పాటు ఏహెచ్ టీయూ పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా రవి

## నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**వరంగల్ వాయిస్,హనుమకొండ :** వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన తుల్ల రవికి బుధవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నియామక పత్రం అందజేసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత రవి ఎమ్మెల్యే నాగరాజుకు నాయకులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యక్ష పదవికి వన్నె తెచ్చే విధంగా కష్టపడి పని చేయాలని సూచలనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించరా ?




**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర కాలం పూర్తికావోస్తున్నప్పటికి నేటికీ రాష్టానికి విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటని పీడీఎస్ యూ రాష్ట్ర నాయకురాలు పి.అనూష, కేయూ కన్వీనర్ బాలు తీవ్రంగా ఆక్షేపించారు. బుధవారం కేయూ లో పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.అనూష, బాలులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగాభివృద్ధి పట్ల, విద్యార్థుల సంక్షేమం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విద్యా రంగానికి బడ్జెట్ లో 30శాతం నిధులను కేటాయించాలని, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రాథమిక విద్యలో విద్యా హక్కు చట్టానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిటెన్షన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని, మోడీ ప్రభుత్వం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన యూజీసీ ముసాయిదా-2025 ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అమెరికాలో భారతీయ పౌరులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొనసాగిస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ నాయకులు గణేష్, యాదగిరి, హరికృష్ణ, గని, రాజశేఖర్, రాజకుమార్, సాయి, నాగరాజు, చందన, సాధన, మానస, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఎమ్మెల్యే పరామర్శ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలంలోని జోగ్యతండా గ్రామ పంచాయతీలో తన శారీరక సుఖానికి అడ్డు వస్తున్నారని పిల్లలకు కూల్ డ్రింక్ లో గడ్డిమందు ఇచ్చిన తల్లి ఉషా పైశాచికానికి బలైన చిన్నారులను ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారం పరామర్శించారు. హైదరాబాద్ లోని నిలోఫర్ హాస్పిటల్ లో చావు బతుకుల మధ్య పోరాటం చేస్తున్న చిన్నారులు నిత్యశ్రీ, వరుణ్ తేజ్ లను హాస్పిటల్ లో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో వాకబు చేశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ వైద్యులను కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులకు సూచించారు. జోగ్యతండా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆంగోత్ వెంకన్న ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో 'షైన్' ప్రభంజనం



G. Vikas (App. No. 250310488959) 98.59 | P. Sri Mahesh (App. No. 250310030686) 97.23 | Ch. Srithan (App. No. 250310037884) 96.04

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో హనుమకొండలోని షైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. తమ కళాశాల విద్యార్థి 98.59 పర్సంటైల్ సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు సాధించారని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగల కుమార్, డైరెక్టర్లు మూగల రమ, పి.రాజేంద్ర కుమార్, మూగల రమేష్ తెలిపారు. మంగళవారం సాయంత్రం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో షైన్ విద్యార్థులు జాతీయస్థాయి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మొదటి నుంచి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్, నీట్ లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు. తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో జి.వికాస్ 98.59 పర్సెంటేజ్ సాధించారని, పి.మహేష్ 97.23, సీహెచ్. శ్రీతన్ 96.04 పర్సెంటేజ్ సాధించారని వివరించారు. విద్యార్థులను షైన్ విద్యా సంస్థల చైర్మన్, డైరక్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్, ఐఐటీ కో-ఆర్డినే టర్ రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్ మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలి ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మాణమే ధ్యేయంగా ప్రజలలో అవగాహన కోసం బుధవారం వరంగల్ లో టీఎస్ జేయూ (జర్నలిస్టు యూనియన్) ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి కాకతీయ మెడికల్ కళాశాల వరకు నిర్వహించిన 2కే రన్ ను జీడబ్ల్యూఎంసీ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా 2 కే రన్ లో పాల్గొన్న విద్యార్థులు, అతిథులను టీఎస్ జేయూ శాలువాలు జ్ఞాపికలు అందజేసి సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ నందిరాం నాయక్, వరంగల్ డీపీఆర్ఓ ఆయాబ్ అలీ, డీవైఎస్ఓ సత్యవాణి, పోలీసు ఇన్ స్పెక్టర్లు అబ్దుల్ శుకూర్, వెంకటరత్నం, గోపి, రామకృష్ణ, తహసీల్దార్ ఇక్బాల్, నార్కోటిక్ డ్రగ్స్ ఇన్ స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

## ▪ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**వరంగల్ వాయిస్ తొర్రూరు:** మండలంలోని కర్మాల గ్రామంలో ఇటీవల సాగునీటి కొరత సమస్యను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గుర్తించి, వెంటనే స్పందించి బయన్న వాగు రిజర్వాయర్‌ను రైతులతో కలిసి సందర్శించి ఉన్నతాధికారులతో చర్చించారు. అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయగా, అధికారులు వెంటనే స్పందించి వాటర్ రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదల కారణంగా గ్రామ రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గ్రామాన్ని సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. నీరు రావడంతో గ్రామస్థులు పూలు చల్లి సంబరాలు జరిపారు. రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. కొందరు తాము సాగునీరు అందించామని ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారని వ్యాఖ్యానించారు. ఎవరితో మాట్లాడి నీరు విడుదల చేయించారో చెప్పాలని అన్నారు..



గత 10 సంవత్సరాలపాటు పాలనలో ఉన్న నేతలను ప్రజలు ఎందుకు విస్మరించారో ఆలోచించాలని సూచించారు. మోసపూరిత ప్రచారంతో ప్రజల మద్దతును పొందాలని చూస్తే, ప్రజలు వారిని తిప్పికొడతారని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రజాప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు నమ్మకాన్ని కలిగించామని చెప్పారు. ఎమ్మెల్యే స్పందనకు కర్మాల గ్రామ ప్రజలు, రైతులు, కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, సోమన్న విజయ పల్ రెడ్డి, రామచంద్రు, యువజన నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు, ఉన్నారు.

# నరసింహ స్వామి గంగపుత్ర ఉన్నత స్థానానికి ఎదగాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పెద్దపల్లి జిల్లాకు చెందిన రాచకట్ల నరసింహ స్వామి గంగపుత్ర వాకర్స్ ఇంటర్ నేషనల్ కేబినెట్ జిల్లా జాయింట్ సెక్రటరీ గా నియమితులైన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర తెలంగాణ గంగపుత్ర డాక్టర్ల అసోసియేషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుంగతుర్తి సనత్ గంగపుత్రలు రాచకట్ల నరసింహ స్వామి గంగపుత్రకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ రాచకట్ల నరసింహ స్వామి నిరుపేద గంగపుత్ర కులంలో జన్మించి ఈ స్థాయికి ఎదగడం శుభపరిణామన్నారు. నరసింహ స్వామి గంగపుత్ర రానున్న రోజుల్లో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు వయోవృద్ధులు నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేస్తూ మరింత ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పనిచేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిచే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ జడ్పీటీసీ జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక ఎలక్షన్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, నలమాస పీఏసీఎస్ డైరెక్టర్ మెరుగు ప్రకాష్ గౌడ్, మాజీ సర్పంచ్ సింగారం కుమార్, జిల్లా నాయకులు గుద్దేటి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మెరుగు మాధవి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈదురు వెంకన్న, సీనియర్ నాయకులు సింగారం శ్రీనివాస్, కుల సంఘాలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో గల 'మహాదేవ కన్వెన్షన్ హాల్" లో స్థానిక శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పరకాల పట్టణం, పరకాల, నడికూడ మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య పాల్గొని రాబోయే ఎన్నికలకు సన్నద్ధత పై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం తీసుకురావడం, ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ కాకుండా మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసిన ఘనత సోనియా గాంధీదే అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసందర్భంగా చెప్పారు. రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే ఏకైక






పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. అనంతరం కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణ మరియు ఏడాది పాలనలో ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసందర్భంగా చెప్పారు. అలాగే బీఆర్ఎస్, బీజేపీలు చేసే అబద్ధపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. ప్రతిఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్లు ఇనుగాల వెంకటరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రామ రాజేష్ ఖన్నాకు అవార్డు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోచమ్మ మైదాన్ నుంచి కాకతీయ మెడికల్ కాలేజ్ వరకు 2 కె రన్ ఆన్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవలు చేసినందుకు గుర్తింపుగా (టీఎస్ జేయూ) తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నుంచి సర్టిఫికెట్ షీల్డ్ ను ట్రాఫిక్ సీఐ రామకృష్ణ చేతుల మీదుగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నాఅవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్.భరత్ కుమార్, ఎపిడిమిక్ సెల్ సూపర్ వైజర్ అంజద్ అలీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ భరత్ కుమార్ కు సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోచమ్మ మైదాన్ నుంచి కాకతీయ మెడికల్ కాలేజ్ వరకు 2 కె రన్ ఆన్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ర్యాలీలో పాల్గొన్న దేశాయిపేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్ కు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఘనంగా సన్మానించారు. ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గుర్తింపుగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నుంచి సర్టిఫికెట్, షీల్డ్ ను ఏసీపీ నందిరాం నాయక్ చేతుల మీదుగా ఆయన తీసుకున్నారు.

# సీఐ సత్యనారాయణ రెడ్డికి సన్మానం



**వరంగల్ వాయిస్, సుబేదారి :** ఈ నెల 9 ఆదివారం కలెక్టర్ ఆఫీసు ఎదురుగా ద్విచక్ర వాహనం ఆక్సిడెంట్ జరుగగా అటున వెళ్తున సుబేదారీ సీఐ సత్యనారాయణ రెడ్డి గమనించి వెంటనే 108 వాహనం కాల్ చేసి ఆక్సిడెంట్ జరిగిన వ్యక్తిని స్వయానా 108లో ఎక్కించి హాస్పిటల్ కు తరలించి వెంటనే వారి ఇంటి సభ్యులకు సమాచారం తెలియపరిచారు. తదుపరి వారి యోగక్షేమాలు కూడా తెలుసుకున్నారు. ఈ సంఘటనకు వారు రెస్పాన్స్ అయినా విధానాన్ని జిల్లా కాంగ్రెస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్రెసిడెంట్ కేతిడీ దీపక్ రెడ్డి బుధవారం వారిని కలిసి అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సాయి ప్రసన్న, అభినై రెడ్డి, నబీన్ అహ్మద్, అమిత్ కుమార్ పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటిన మహబూబాబాద్ కుర్రోడు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నిన్న ప్రకటించిన జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉమ్మగాని మధు-కృష్ణవేణిల పెద్ద కుమారుడు వశిష్ట్ గౌడ్ 98.14 శాతంతో అత్యున్నత ప్రతిభ కనపరిచాడు. జేఈఈ మెయిన్స్ లో మంచి ర్యాంకు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. మొదటిసారి మానుకోటలో జేఈఈ ర్యాంకు సాధించిన వశిష్టకు మార్గదర్శి బీఈడీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, తోటి జర్నలిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అమ్మలు దీవించండి

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు నెహ్రూ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల శివారు కస్నతండా గ్రామపంచాయతీ పరిధిలో కొలువైన శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనదేవతల ఆశీస్సులతో డోర్నకల్ నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు దేవసింగ్, అనంతుల ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్ఫూర్తి ప్రదాత సంత్ రవిదాస్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక చౌరస్తాలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆదేశాల మేరకు దళితుల స్ఫూర్తి ప్రదాత సంత్ రవిదాస్ జన్మదిన సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు చమార్ చెప్పులు కుట్టే వ్యక్తి దగ్గర ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్టిన్ లూథర్ మాట్లాడుతూ గురువు సంతు దాస్ వారణాసిలోని 15వ శతాబ్దంలో వారణాసి సెల్ గోవర్ధన్ పూర్ గ్రామంలో మాదిగ కులంలో జన్మించారు. వీరు సన్యాసి ఆధ్యాత్మిక గురువు, వీరు మాదిగ కులానికి చెందిన వారికి ఎన్నో ఆత్మాధిక సేవలను అందించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇంచార్జి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, తగరపు బాబురావు, ఉపాధ్యక్షులు పోలేపాక జనార్ధన్, దామెర సదానందం, నలిగంటి నరసింగం, కార్యదర్శులు ఇల్లందుల కిషన్, కంచర్ల విజయ్, మారుమూల ప్రవీణ్, దామెర అశోక్, దళిత సామాజిక వర్గానికి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

## ➲ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి కృషి చేస్తున్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు తొర్రూరు పట్టణంలోని హరిపిరాల రోడ్డు వద్ద ఉన్న మంచినీటి బావిని, తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావిని బుధవారం సందర్శించారు. తాగునీటి వనరుల స్థితిని పరిశీలించారు. నీటి నిల్వలు, నీటి శుద్ధి స్థాయిలను అధికారులతో సమీక్షించారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి నిల్వలు తగ్గకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని, నీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణ, మండల ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటి వనరుల సంరక్షణ, మెరుగైన నిర్వహణ, సరైన సరఫరా కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బంది కలిగితే తట్టుకోలేం. అందుకే, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్శన ద్వారా తొర్రూరు పట్టణం, తొర్రూరు ప్రజలకు తాగునీటి కొరత రాకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వేసవికి ముందు తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు తాగునీటి అందుబాటును నిర్ధారించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మంగలపెల్లి రాం చంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, దరావత్ సోమన్న, ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, పట్టణ ప్రజాప్రతినిధులు, తదితరులు, ఉన్నారు.

# కేయూ అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ సంఘాలు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ ఆధ్వర్యంలో ఇటీవల నియామకమై బాధ్యతలు చేపట్టిన కాకతీయ విశ్వవిద్యాలయ నూతన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసుల మమత, దూర విద్యా కేంద్రం సంచాలకులు ఆచార్య బానోత్ సురేష్ లాల్ లను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అవకాశం ఉన్న మేరకు కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు మీ వంతు కృషిగా విశ్వవిద్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జాక్ నాయకులు వారిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, రాయికంటి సురేష్ కుమార్, నాగుల శివప్రసాద్, కొడవటిగంటి దయాకర్, గోపి, జూన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాదు నాంపల్లిలోని టీఎన్జీవో భవన్ లో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన పీఆర్సీ, పెండింగ్ డీఏలు వెంటనే ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కేంద్ర సంఘాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టిలో పెట్టిన విధంగా రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వాన్ని కోరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బిల్లులన్నీ ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఉద్యోగులకు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కేంద్ర సంఘాన్ని కోరారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఘనంగా మాఘ మాసంలో శుక్ల పక్షం పౌర్ణమి బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం కురవి మండలం నేరడ గ్రామం నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం పూర్వం నుంచి ప్రతి సంవత్సరం మాఘ మాసం పౌర్ణమి రోజున గ్రామ పెద్దలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అందరూ కలిసి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని కల్యాణంలో కూర్చునే వారి ఇంటి నుంచి డప్పు చప్పుళ్లతో మంగళ పూజాసామాగ్రి తీసుకెళ్తారు. అలానే ప్రతి సంవత్సరం మాఘమాసం రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణానికి పూలమాలల బాల్నే మృత్యుంజయ-దేవకమ్మ ఇంటి దగ్గర గ్రామ పెద్దలతో కలిసి తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ అభిషేక కార్యక్రమాన్ని అర్చకులు సుధాకర్ శాస్త్రి రెండు జంటలు భూక్య దేవిసింగ్-నీలవేణి, భూక్య భక్షీ-సరోజ దంపతులను పీటలపై కూర్చొ బెట్టి విగ్రహాలతో ఘనంగా స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం లానే దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సుధాకర చారి, గ్రామ పెద్దలు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు కొలిపాక రాములు, అబ్బయ్య, ఆంజనేయులు దంపతులు, మదూరి వీరభద్రం, కొయ్యల సత్యం, నూకల వెంకయ్య, నూకల మల్లయ్య, కురవి ఆలయ పాలక చైర్మన్ కోర్ను రవీందర్ రెడ్డి దంపతులు, రాజేందర్ రెడ్డి, బాల్నే సుమన్, తిపిరి శెట్టి ప్రసన్న కుమార్ దంపతులు, రవి కుమార్, ఇరుగు వెంకన్న, ప్రశాంత్, అనిల్ దంపతులు, భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.




గడ్డం
కేశవమూర్తి



# ఫార్మసిస్టుల ఆత్మబంధువు..
# బత్తిని సుదర్శన్ గౌడ్

- ఆయన సేవలు ఆదర్శనీయం
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
- ఉన్నత లక్ష్యంతో ముందుకు

**ఆయన ఫార్మసిస్టుల ఆత్మబంధువు. త్యాగం, కష్టం, శ్రమ లాంటి విలువలతో పెరిగాడు. తనది ఓ సాధారణ గీతా కార్మిక కుటుంబమైనప్పటికీ, ఎంతో కష్టపడి చదువుకున్నాడు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్ట్ గా ఉద్యోగంలో చేరి, నేడు రాష్ట్ర ఫార్మసిస్టులందరికీ మార్గదర్శకుడైనారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారం.. వారికి సమాన వేతనాల అమలు కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఆయనే.. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్. గత రెండున్నర దశాబ్దాలుగా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ట్రాన్స్ ఫర్స్, ప్రమోషన్స్, సర్వీస్ మ్యాటర్స్ విషయాలను అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ, వాటి పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నారు.**

విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న సుదర్శన్ గౌడ్ యువ ఫార్మసిస్టులందరికీ ఆదర్శప్రాయుడు. 1968 జూన్ 14న నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా, నేటి హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్ల కానిపర్తి గ్రామంలో బత్తిని నర్సమ్మ, ఆగయ్య దంపతులకు సుదర్శన్ గౌడ్ జన్మించారు. వీరిది సాధారణ గీత కార్మిక కుటుంబం. 1990 జూన్ 13న హిమబిందును ఆయన వివాహం చేసుకున్నారు. వీరి కుమారుడు సుశాంత్ అమెరికాలో ప్రఖ్యాత గూగుల్ సంస్థలో పని చేస్తుండగా, కూతురు శ్రీ తేజ హైదరాబాద్ లోని ఇన్ఫోసిస్ కంపెనీలో పనిచేస్తున్నారు.

## విద్యాభ్యాసం..

బత్తిని సుదర్శన్ గౌడ్ ప్రాథమిక, హై స్కూల్ విద్యాభ్యాసం స్వగ్రామం గట్ల కానిపర్తి జడ్పీహెచ్ఎస్ లో కొనసాగింది. వరంగల్ లాల్ బహదూర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ పూర్తిచేశారు. ప్రభుత్వ ఐటిఐ లో ఎలక్ట్రికల్ డిప్లమా , పరకాల ప్రభుత్వ కళాశాలలో డిప్లమా ఇన్ ఫార్మసీ అభ్యసించారు. ఆ తరువాత హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ పూర్తి చేశారు.

## ఉద్యోగ ప్రస్థానం..

1999 జూలై 6న ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మసిస్ట్ గా ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు. గత రెండున్నర దశాబ్దాలుగా వివిధ ప్రాంతాల్లో పనిచేశారు. కొత్తగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వరంగల్ సెంట్రల్ ప్రిజన్, మేడపల్లి ఆరోగ్య కేంద్రం, వరంగల్ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఫార్మసిస్టుగా సేవలందించారు. 2024 ఆగస్టు నుంచి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో డిప్యూటేషన్ పై జిల్లా ఫార్మసీ ఇంచార్జిగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో విశిష్ట సేవలు అందించారు. సుదర్శన్ గౌడ్ ఎక్కడ పని చేసినా ఉన్నతాధికారులతో శభాష్ అనిపించుకున్నారు.

## సంఘం నేతగా..

చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉన్న బత్తిని సుదర్శన్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ నగర అధ్యక్షుడిగా సేవలందించారు. ఐఎన్ టీ యూసీ 3194 వరంగల్ జోన్ ప్రెసిడెంట్ గా, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా, చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీ), వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) స్టేట్ కన్వీనర్ గా, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేశారు. 2023 సెప్టెంబర్ 9 నుంచి తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో వైద్య సేవలు విస్తరించాలని అంటారాయన. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలి. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి చిన్న స్థాయి ఉద్యోగి నుంచి స్పెషలిస్ట్ వైద్యుల వరకు అందరు కూడా సేవాభావంతో పనిచేయాలంటారు .ప్రభుత్వ ఉద్యోగులందరికీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందించుటకు సుదర్శన్ గౌడ్ ప్రయత్నం చేస్తున్నారు. అలాగే రిటైర్ మెంట్ అయ్యే ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ అన్నీ కూడా అతడి ఉద్యోగ విరమణ రోజున ఇప్పించుటకు కృషి చేస్తున్నారు. ఫార్మసిస్టుగా, యూనియన్ రాష్ట్ర నేతగా సమర్థవంతంగా పనిచేసిన సుదర్శన్ గౌడ్ ఆగస్టు 15, జనవరి 26 జాతీయ పండుగల సందర్భంగా జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర మంత్రుల చేత పలు ప్రశంసాపత్రాలు పొందారు. మాజీ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, రాజీవ్ గాంధీలను స్పూర్తిగా తీసుకున్న ఆయన ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు.





## ఫార్మసిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి..

పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని బత్తిని సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఫార్మసిస్టులకు అత్యధిక వేతనాలు, తగిన గుర్తింపునిస్తున్నారని, కరోనా సమయంలో వ్యాక్సిన్ తయారుచేసి కోట్లాదిమంది ప్రాణాలు కాపాడిన ఘనత ఫార్మసిస్టుల దేనని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసిస్టులకు ఎటువంటి గుర్తింపు లేదని ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ గుర్తించి ఫార్మసిస్టులకు డాక్టర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు. అలాగే ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా పేరు మార్చాలని ప్రతి ఫార్మసిస్టుకు అతని సర్వీస్ లో నాలుగు రకాల ప్రమోషన్లు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి జిల్లా ఫార్మసీ స్టోర్స్ లో సూపర్ వైజర్ పోస్ట్, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు ఫార్మసిస్టులను నియమించాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ కేంద్రాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఫార్మసిస్టులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని, అన్ని మెడికల్ కాలేజీలలో ఫార్మసిస్ట్ గ్రేడ్ వన్, ఫార్మసీ సూపర్ వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన కోరారు.













# ఓవైపు నీటి వృథా.. మరోవైపు నీటి ఎద్దడి



- మొద్దు నిద్రలో పంచాయతీ అధికారులు
- తాళ్లపూసపల్లిలో విచిత్ర పరిస్థితి
- అధికారుల నిర్లక్ష్యంతో నీటి వృథా
- చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

ఓ పక్క ఎండలు మండిపోతుంటే.. మరోపక్క నీటి ఎద్దడి జనాలను ఆగమాగం చేస్తోంది. ఈ సమయంలో పక్కా ప్రణాళికతో జనాల నీటి సమస్యలు తీర్చాల్సిన గ్రామ పంచాయతీ అధికారులు మొద్దు నిద్రలో ఊగుతున్నారు. దీంతో తాళ్లపూసపల్లి గ్రామంలో తీవ్రంగా నీటి వృథా జరుగుతుంది. గ్రామంలో ఒక పక్క తీవ్రంగా నీటి ఎద్దడి ఉంటే.. ఇంకో పక్క పబ్లిక్ కుళాయిల నుంచి నీరు వృథాగా పోతున్న తీరును చూసి గ్రామస్తులు ఇదయ్యా.. మా అధికారుల తీరంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

**– వరంగల్ వాయిస్, కేసముద్రం**

వేసవి వచ్చిందంటే చాలు గ్రామ పంచాయతీల్లో నీటి ఎద్దడి సర్వసాధారణంగా మారింది. దీనికి గ్రామ పంచాయతీ అధికారులు గతంలో పక్కా ప్రణాళికతో ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటిని అందించే పరిస్థితి ఉండేది. కానీ, ఈ వేసవికి నీటి ఎద్దడి సంగతి అటుంచితే... నీటి వృథా విచ్చవిడిగా సాగుతోంది. నీటిని పొదుపుగా వాడితేనే నీటి ఎద్దడిని నివారించవచ్చనే విషయం మరిచిన గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం నలుగురు నవ్వితే మాకేంటి సిగ్గు అన్నట్లుగా ఉందని గ్రామస్తులు అంటున్నారు.

**పట్టించుకోని పంచాయతీ అధికారులు**

మహబూబాబాద్ మండలం తాళ్ల పూసపల్లి గ్రామంలో ఒక వైపు కొన్ని కాలనీల్లో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరో వైపు పబ్లిక్ కళాయిల నుంచి నీరు వృధాగా పోతుంది. దీన్ని పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటిని వృధా చేయొద్దని, ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న అధికారులు పెడచెవిన పెడుతూ నీటి వృధాను పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. గ్రామంలో ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న చేతిపంపు పనిచేయకపోవడంతో దేవాలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు నీటి వృధాను అరికట్టి నీటి ఎద్దడి ఉన్న కాలనీల్లో నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



### నీటి వృథాను అరికట్టాలి

**- బండి విజయ్, గ్రామస్తుడు**

మా తాళ్ల పూసపల్లి గ్రామంలో నీటి వృధాకు కారణం గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పనితీరే ప్రధాన కారణం. అధికారులు నీటి పంపిణీపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి కానీ, నీరు వృధాగా పోతున్న పట్టించుకోవడం లేదు. దీంతో వేసవికాలంలో మరింతగా గడ్డు పరిస్థితులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఇప్పటికై ఉన్నతాధికారులు ఈ నీటి వృధాను అరికట్టేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.



# చిలుక ఇందిరకు ఘన నివాళి

- ఘనంగా ఏకాదశ పెద్దకర్మ కార్యక్రమం
- హాజరైన కంచె వేణు, గడ్డం కేశవ మూర్తి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక ఎక్సైజ్ కాలనీలోని రాధా గ్రాండ్ బాంకెట్ హాల్ లో దివంగత చిలుక ఇందిర పెద్దకర్మ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కంచె వేణు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి, కుమారుడు డాక్టర్ చిలుక కిరణ్, కోడలు డాక్టర్ కృష్ణవేణిలతో పాటు బంధుమిత్రులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

- ఉక్కు పాదం మోపెందుకు సిద్ధం
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** ఎవరైనా అక్రమంగా ఇసుక రావాణాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపెందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు సన్నద్ధమాయ్యారు. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంపులను పరిశీలించారు. ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.



# పాత స్టాక్.. కొత్త ధరలు

- దామెర మండలంలో మద్యం వ్యాపారుల దందా!
- అధికారుల తీరుపై మందుబాబుల మండిపాటు
- వినియోగదారుల్లో పెరుగుతున్న వ్యతిరేకత

**వరంగల్ వాయిస్, దామెర :** ధరలు పెంపును ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, పాత స్టాక్ కు కొత్త రేటు విధించకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే దామెర మండలంలో మద్యం దుకాణవారులు ప్రభుత్వ నిబంధరణను గాలికొదిలి పాత బీరు, మద్యం సీసాలపై అధిక ధరలు వసూలు వేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

స్ట్రాంగ్ బీర్ బాటిల్ పై 190, లైట్ బీట్ బాటిల్ పై 180 అదనంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. మద్యం వ్యాపారుల దోపిడిని నిరోధించేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేసిన మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను పాటించని వైన్ షాపుల లైసెన్సు రద్దు చేయాలని, ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి అక్రమ విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం దీన్ని పట్టించుకోకపోతే, ప్రజలు నిరసన బాట పట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. మద్యం విక్రమాలపై నియంత్రణను పకడ్బందీగా అమలు చేయకుంటే దీని ప్రభావం భవిష్యత్ రాజకీయాలపై కూడా పడే అవకాశముందని సూచిస్తున్నారు.

# కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

- చికెన్ తక్కువగా తినాలని సూచనలు
- ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మ ర ణి స్తుం ద టం తో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిటైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతించాలని, శానిటైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి వెల్లడిరచారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడిరచారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడిరచారు.



# సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఈ నెల 15 న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు. ఏటా ప్రభుత్వం అధికారికంగా దీనిని నిర్వహిస్తోంది. ఉత్సవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిశారు. ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com